# ఎన్నికలప్పుడే వచ్చే నాయకులకు గుణపాఠం చెప్పాలి

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారిని గుర్తించాలి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- మునగాల మండలంలో విస్తృత పర్యటన


మునగాల : మాధవరం ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల, నవంబర్ 18 : ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ నాయకురాలు పద్మావతిఉత్తమ్‌కు ప్రజలు గుర్తొస్తారని, అలాంటి వారికి ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రజలను కోరారు. శనివారం ఆయన మండలంలోని మాధవరం, ఈదులవాగుతండా, వెంకటరామాపురం, కలకోవ, మునగాల, నారాయణగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రతి గ్రామానికి రూ.15నుంచి రూ.20లక్షల సంక్షేమ పథకాలు మాత్రమే అందితే ప్రస్తుతం కోట్లాది రూపాయలు అందుతున్నాయన్నారు. కొందరు ప్రభుత్వంలో లబ్ధి పొంది ప్రస్తుతం పార్టీని వీడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విమర్శిస్తున్నారన్నారు. మండలంలో ప్రతి గ్రామానికీ సురక్షితమైన తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కోదాడ లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, మద్దతు ధర, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం ద్వారా రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం పండుగలా మారిందన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లెక్కిన రైతులు ప్రస్తుతం 24గంటల సరఫరాతో సంతోషంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలో తనను మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి మోసపోద్దని ప్రజలకు సూచించారు. తాను ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వారిని ఆదరించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో ఇండ్లు లేని వారికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టిస్తామన్నారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికను ప్రచారం చేసి మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, సుంకర అజయ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్‌రెడ్డి, కందుల మధు, సర్పంచులు నంద్యాల విజయలక్ష్మి, ప్రసాద్, రాము, సుజాత, లాక్యానాయక్, చైర్మన్ సీతారాములు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న ప్రజలు


కోదాడ టౌన్ : ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

కోదాడటౌన్, నవంబర్ 18 : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహనకు ఎస్ఆర్ఎం, న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా నుంచి 'ఓటు జన్మ హక్కు, ఓటు వజ్రాయుధం, ఓటు భవితకు చోటు' అంటూ నినాదాలు చేస్తూ శనివారం ర్యాలీ తీశారు. దేశం, రాష్ట్రం, మన ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే ప్రజలకు సుపరిపాలన అందించే మంచి లక్షణాలు కలిగిన నాయకుడు కావాలని అది ఓటుతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎవరూ ఎక్కడ ఓటు ఉన్నా వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్.రాజా, ఎస్ఐ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

మోతె : ఓటు హక్కు ప్రజాస్వామ్యాన్ని మారుస్తుందని జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లక్ష్మీ కామేశ్వరి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఎన్నికలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు విలువ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, కిశోర్, విజయలక్ష్మి, రామారావు, ఆజాద్, శైలజ, శోభ పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, నవంబర్ 18 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు శనివారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుఢ వాహనంపై స్వామిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


కోదాడ టౌన్ : 28వ వార్డు ఇంటింటి ప్రచారంలో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోడలు నవత


కోదాడ టౌన్ : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర

కోదాడటౌన్, నవంబర్ 18 : అన్ని విధాలుగా ఆదుకుంటున్న బీఆర్‌ఎస్‌కే ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలిపించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర, కోడలు నవత కోరారు. పట్టణంలోని 28,29వార్డుల్లో శనివారం వారు కోదాడ సహకార సంఘం చైర్మన్ ఆవుల రామారావు, స్థానిక కౌన్సిలర్ వంటిపులి రమాశ్రీనివాస్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరిస్తూ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ పట్టణాధ్యక్షుడు కుక్కడపు బాబు, నెమ్మాది దేవమణి ప్రకాశ్‌బాబు, మల్లికార్జున్, గడియారం శ్రీను, లింగం రమేశ్, సైదులు, ఉమ, సుంకర అభిదర్‌నాయుడు పాల్గొన్నారు.

చిలుకూరు : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపునకు బీఆర్‌ఎస్ నాయకులు మండలంలో శనివారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండే మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డా సురేశ్, జానిమియా, అల్సకాని జనార్దన్, బెల్లంకొండ నాగయ్య, గంధ్ర యాదగిరి, కస్తూరి సైదులు, అన్నపూర్ణ, కొడారు రాంబాబు, వీరబాబు, లింగరాజు, శ్రీను పాల్గొన్నారు.

మోతె : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని హుస్సేనాబాద్‌లో శనివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపు నల్లేరుపై నడకేనని పేర్కొన్నారు. కార్యకర్తలు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికి వివరించాలన్నారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. మండలంలో 10వేల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో విజయ్, సుధాకర్, లింగయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. నియోజకవర్గంలోనే బొల్లం మల్లన్నకు నడిగూడెంలో అత్యధిక మెజార్టీని తేవాలని కోరారు. కార్యక్రమంలో బడేటి చంద్రయ్య, మేకల గంగరాజు, బోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీను, సుధాకర్, జలీల్, శ్రీరాముల శేషు పాల్గొన్నారు.


చిలుకూరు : నారాయణపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు


నడిగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, RAMAIAH KANAMARLAPUDI, R/o. H.No. 1-112/F/1, Huzurnagar, Suryapet-508 204. Changed My Name RAMA RAO KANAMARLAPUDI. S/o. Kondaiah Kanamarlapudi.
NT-320286

గొప్ప అవకాశం
గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం ఇంటి వద్ద చేస్తు నెలకు 25,000 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు, 18+అందరు అర్హులే సంప్ర|| 8074545356.
NLG-

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

పాస్‌పోర్ట్ పోయినది
కన్నెబోయిన నాగార్జున s/o కన్నెబోయిన రాజు R/o H No : 4-85 కోటగురుజు బజర్, నకిరేకల్ టౌన్,& మం., నల్లగొండ జిల్లా. నా యొక్క పాస్ పోర్ట్ (No.Z6321581) నేను నల్లగొండ లోని రామగిరి రోడ్ లో ప్రయాణిస్తుండగా పోయినది.దొరికినవారు సంప్ర|| 9160929596.
NLG-

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

